వ్యాస కౌముది



మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

# 119
# మహాత్మా గాంధి–25



## *బోయెర్ యుద్ధం (Boer War) సమయంలో గాంధీజీ సేవ*

దక్షిణ ఆఫ్రికాలో అక్టోబర్ 11, 1899 నుంచి మే 31, 1902 వరకు 19 నెలల పాటు బ్రిటిష్ సామ్రాజ్యం, మధ్య రెండు బోయర్ (Boer) రిపబ్లిక్ రాష్ట్రాలు మధ్య యుద్ధం జరిగింది. దీనిని Anglo–Boer War లేక Second Boer War అంటారు. ఈ రెండు రాష్ట్రాల ప్రజలు డచ్ భాష మాట్లాడుతారు. ఒకప్పుడు డెన్మార్క్, ప్రస్తుతం 'నెదర్లాండ్స్' (The Netherlands) గా పిలువడే, ఈ దేశంలో డచ్ మాట్లాడుతారు. ఈ డచ్ ప్రజలు 17, 18, 19 వ శతాబ్దాలలో దక్షిణ ఆఫ్రికాకు వలస వెళ్ళటం జరిగింది. డచ్–ఆఫ్రికన్ భాషలో రైతులను (farmers) 'Boers' అని అంటారు.

యుద్ధానికి ముందు ఈ రెండు Boer రాష్ట్రాలలో బంగారం, వజ్ర నిక్షేపాలు బయటపడ్డాయి. వీటిని దక్షిణ ఆఫ్రికాను పాలించే ఆంగ్లేయులు స్వాధీనం చేసుకునే సమయంలో Boer ప్రజలు వారిని అడ్డగించటం జరిగింది. చివరకు ఈ రెండు సమూహాల మధ్య యుద్ధానికి దారి తీసింది. చివరకు ఆంగ్లేయులకు విజయం వరించిన తదుపరి Boer ప్రజలు ఓటమిని అంగీకరించక కొంత కాలం గొరిల్లా యుద్ధం జరిపారు. చివరకు Boer ప్రజలు ఓటమిని అంగీకరించారు.

ఈ యుద్ధాన్ని ప్రకటించినప్పుడు గాంధీజీ సానుభూతి బోయర్ ప్రజల మీదే ఉంది. కాని ఇటు వంటి విషయాలలో వ్యక్తిగత విశ్వాసాలను అమలుచేయటం ఆయనకు ఇష్టం లేదు. దీని మీద ఆయన లో అంతర్మధనం జరిగింది. కొన్ని ఏళ్ల క్రితం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసిన గాంధీజీ బోయర్ యుద్ధం విషయంలో ఆయన ఆంగ్లేయ సామ్రాజ్యానికి అండగా నిలవటం జరిగింది. ఈ సూత్రా న్ని భారతావనిలో కూడా పాటిస్తే ఆంగ్లేయులనుంచి పూర్తి విముక్తి సాధించవచ్చని ఆయన భావిం చటం జరిగింది. ఇచ్చట దక్షిణ ఆఫ్రికాలో ఆంగ్లేయులకు మద్దతుగా అనేక మంది సహచరులను కూడ గట్టుకుని 1899 అక్టోబర్ 11 వతేదీన అంబులెన్స్ (ambulance) దళాలను ఏర్పాటు చేసి క్షత గాత్రులకు సేవ చేయాలని భావించారు.

ఆ రోజుల్లో సగటు ఆంగ్లేయుడు భారతీయులు పిరికివాళ్ళు అని, వాళ్ళు ముందుగా తమ స్వప్ర యోజనాలే చూసుకుంటారు అని పరిహసిస్తాడు. అందుకుని గాంధీజీ స్నేహితులలో చాలా మంది అంబులెన్స్ విషయంలో ఆయనకు సహకరించడానికి ముందుకు రాలేదు. కాని Dr. Booth గాంధీజీకి హృదయ పూర్వకంగా మద్దతు ఇచ్చారు. ఈయన గాంధీజీని, ఆయన సహచరులకు అంబులెన్స్ కు సంబంధించిన పనులలో శిక్షణ ఇచ్చాడు. Mr. Laughton (దాదా అబ్దుల్లా కు న్యాయ సలహాదారు) మరియు Harry Escombe గాంధీజీ ప్రణాళికకు పూర్తి మద్దతు ఇచ్చి ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తే అధికారులు వీరి సేవలు అవసరంలేదని చెప్పటం జరిగింది.

ఈ తిరస్కారం గాంధీజీకి నచ్చక Dr Booth చొరవతో నాటాల్ బిషప్ ను కలిసి విషయం వివరించగా ఆయన సంతోషించి భారతీయుల సేవలు ఉపయోగించుకోటానికి అంగీకరించాడు. 1,100 మంది సభ్యులు, 40 మంది నాయకులు గల ఈ స్వచ్ఛంద దళంలో 300 మంది స్వేచ్ఛా భారతీయులు, మిగతా వ్యక్తులు ఒప్పంద (indetured) భారతీయులు. గాంధీజీ నాయకత్వంలో ఈ సేవా దళం రెడ్ క్రాస్ (Red Cross) రక్షణతో అత్యంత సమర్థవంతంగా ఆంగ్లేయులకు సహకరించింది. ఈ సేవా దళంలో హిందువులు, మహ్మదీయులు, తమిళులు, తెలుగువారు, గుజరాతీలు, సింధీలు, తదితర భారతీయు లు ఉన్నారు.

ఆ బోయర్ యుద్ధం సమయంలో ఇరువైపులా తీవ్రమైన కాల్పులు జరిగిగాయి. ఈ దళ సభ్యులు కాల్పులకు దూరంగా ఉండి క్షతగాత్రులకు వైద్యసేవలు అందించారు. దక్షిణ ఆఫ్రికా సైన్యాధ్యక్షుడు Redvers Buller సలహో

మేరకు కాల్పులు జరిగే సమయంలోనే మైదానంలో గాయపడ్డ సైనికులను బయటకు తీసుకువెళ్లి అత్యవసర వైద్య సహాయం అందించి వారిని ప్రాణాపాయంనుంచి గాంధీజీ దళం కాపాడింది.

యుద్ధం జరిగిన 6 వారాల సమయంలో దళ సభ్యులు క్షతగాత్రులను stretchers మీద వేసుకుని రోజుకు 20–25 మైళ్ళు నడిచి ఆసుపత్రులకు తీసుకువెళ్లేవారు. ఈ యుద్ధంలో తీవ్రంగా గాయపడ్డ పదాతి దళ అధికారి Edward Woodgate ని కూడా stretcher మీద తీసుకువెళ్లడం జరిగింది.

6 వారాల తరువాత జరిగిన యుద్ధవిరమణతో గాంధీజీ సేవదళం పని ముగిసింది. ఈ సమ యంలో దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వానికి సహాయంగా ఇంగ్లండ్, భారతావని నుంచి సైనికుల్ని రప్పించటం జరిగింది. గాంధీజీ నాయకత్వంలో సేవా దళం చేసిన సేవలను దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం చాలా ప్రశం చించింది. తద్వారా భారతీయుల ప్రతిష్ట చాలా పెరిగింది. వీరి సేవలవల్ల తెల్లవారి హృదయాలలో భారతీయులంటే సద్భావం మొదలయింది. వార్తాపత్రికలు భారతీయుల గురించి ప్రశంసనీయమైన పాటలు, గేయాలు, ప్రాసలు, పల్లవిలతో ప్రచురించాయి. “ఏదైనా వీరు ఈ మన సామ్రాజ్య పుత్రులే” అని పొగిడాయి. ఇదంతా గాంధీజీ చొరవ వలనే సాధ్యమయింది. జనరల్ Redvers Buller ఈ సేవా దళ కృషిని ప్రశంసిస్తూ గాంధీజీ తో పాటు నాయకులందరికీ యుద్ధ పతకాలు (War Medals) ప్రదానం చేయటం జరిగింది.

భవిష్యత్తులో భారతావని స్వాతంత్ర్యానికి గాంధీజీ చేయబోయే పోరాటానికి ఇది నాంది.

*మరోసారి గాంధీజీ భారతావని పర్యటన*

బోయర్ యుద్ధ విధులు అనంతరం తాను దక్షిణ ఆఫ్రికాలో చేయవలసిన దానికంటే తాను భారతావనిలో చేయగలిగినది చాలాఉందని గాంధీజీ భావించారు. అచ్చటి స్నేహితులు ఆయనను స్వదేశం తిరిగి రమ్మని కోరారు. వారి సలహామేరకు తన బాధ్యతలనుంచి విడుదల చేయమని సేవాదళ సభ్యు లను అభ్యర్థించగా వారు అంగీకరించి ఒక షరతుతో ఆమోదించారు. అది ఒక సంవత్సరం లోపల దక్షిణ ఆఫ్రికా తిరిగి రావాలని. ఈ షరతును గాంధీజీ వెంటనే మన్నించటం జరిగింది. ఆ తరువాత జరిగిన గాంధీజీ మాటలలోనే తెలుసుకుందాము.

“ఆ సమయంలో నాకు నాటాల్ తో చాలా సాన్నిహిత్యం ఏర్పడింది. నాటాల్ భారతీయులు వెంటనే నాకు తమ ప్రేమామృతంతో నాకు స్నానం చేయించారు. ప్రతి చోటా వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు; నాకు ఖరీదైన

బహుమతులు బహుకరించారు. వీటిల్లో బంగారం, వెండి నగలతో పాటు అత్యంత విలువైన కొన్ని వజ్రాలుకూడా ఉన్నాయి.''

"కాని ఈ బహుమతులు స్వీకరించే హక్కు నాకు ఎక్కడ ఉంది? వీటిని స్వీకరిస్తే సేవా దళంలో పారితోషకం కోసం పనిచేసినట్లుగా ఉంటుంది. ఈ బహుమతులలోఆ ఖాతాదారులు (న్యాయ వృత్తికి సంబంధించిన) ఇచ్చిన కొన్ని తప్ప మిగతావన్నీ సేవా దళం తరుపున నా సహచరులు ఇచ్చినవే. తోటి ప్రజలకు చేసిన సేవ అంతా స్వచ్ఛంద ప్రజా సేవయే. దానికి వెల కట్టలేము.''

"బహుమతులలో నా భార్య కోసం ఇచ్చిన ఒక దాని ఖరీదు 50 గినియాలు (guineas). (అప్పుడు అవి 50 పౌండ్లు కు సమానం). బహుమతులు ఇచ్చిన రోజు రాత్రి నాకు కంటిమీద కునుకు లేదు. నా గదిలో తీవ్ర ఆందోళనతో అటూ ఇటూ తిరిగాను. చివరకు పరిష్కారం దొరకలేదు. అత్యంత ఖరీదైన ఈబహుమతులను తిరస్కరించటం చాలా కష్టమైన పని; కాని అలా అని వాటిని ఉంచుకోటం మరింత కష్టమైనది.''

"ఒక వేళ నేను ఉంచుకున్నా నా పిల్లల సంగతేంటి? నా భార్య గురించి ఏమిటి? వారు ప్రజా సేవలో శిక్షణ పొందారు. నా ఇంట్లో ఖరీదైన ఆభరణాలు లేవు. మేము సామాన్య జీవితానికి అలవాటు పడ్డాము. అటువంటప్పుడు బంగారు గడియారాలు ఎలా ధరించగలము? అలాగే వజ్రపుటుంగరాలు, బంగారు గొలుసులు ఎలా ధరిస్తాము? నేను చాలా కాలంనుంచే ఆభరణాల పట్ల వ్యామోహం తగ్గించుకోమని ప్రజలకు ఉద్భోదిస్తున్నాను. ఈ పరిస్థితిలో బహుమతులుగా వచ్చిన నగలను ఏమి చెయ్యాలిఅని ఆలోచించాను.''

"వీటిని నా దగ్గర ఉంచుకోలేను. చివరకు భారతీయుల సంఘం ఒకటి ఏర్పాటు చేసి దానికి Parsee Rustomjee (Rustomjee Jivanji Ghorkhodu) ను, మరి కొందరిని ధర్మకర్తలుగా నియమించటం జరిగింది. ఈ బహుమతులను ఆ సంఘానికి ఇచ్చే ముందు నా పిల్లలను సంప్రదించాను. వారందరు నా ప్రతిపాదనను ఆమోదిస్తూ 'ఈ విలువైన బహుమతులు మాకు వద్దు; మాకు అవి ఎప్పుడైనా అవ సరం అనిపిస్తే మేము కొనుక్కోగలం. అందువల్ల వీటిని మీరు ఏర్పాటుచేసే సంఘానికి ఇచ్చి వేయండి' అని అన్నారు. నా భార్య మొదట ఒప్పుకోకపోయినా చివరకు నేను చెప్పిన దానికి అంగీకరించింది. ఈ విధంగా నా తలమీద ఉన్న పెద్ద బరువును దించుకున్నాను.''

వెంటనే 1896–1901 మధ్య వచ్చిన అన్ని బహుమతులను ఇచ్చివేయడమైనది. ఇచ్చేముందు ఒక విశ్వాస ఒడంబడిక (trust deed) తయారుచేసి, ధర్మకర్తలతో సంతకాలు పెట్టించి, ఈ బహుమతు లను బ్యాంకు లో జమ చేయటం జరిగింది. వీటిని భవిష్యత్తులో భారతీయుల సేవ కొరకు మాత్రమే నా కోరికలు, ధర్మకర్తల కోరికల మేరకు మాత్రమే వినియోగించమని trust deed లో వ్రాయటం జరిగింది."

"ఎప్పుడైనా ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించటానికి నిధులు కావలసినప్పుడు, ట్రస్టు నుంచి డబ్బు తీయవలసినప్పుడు, అవసరమైన పైకం వేరేవిధంగా సేకరించాము గాని ట్రస్ట్ లో ఉన్న నిధులను ఏనాడూ ముట్టుకోలేదు. ఈ నిధులు, నగలు అలాగే చాలా కాలం అలాగే ఉంచటం జరిగింది. ఆ కారణంగా వాటి విలువ అలాగే పెరుగుతూనే ఉంది. ఈ నా నిర్ణయాన్ని, వివేకాన్ని నా శ్రీమతి చాలా సంతోషించింది. అందువల్ల నేను ప్రలోభాలకు ఏనాడూ లొంగలేదు."

"ప్రజా సేవచేసే వ్యక్తి విలువైన బహుమతులను ఏనాడూ ఆశించకూడదు, తీసుకోకూడదు అని నా గట్టి నమ్మకం."

మరోసారి గాంధీజీ భారతావని పర్యటన

ట్రస్ట్ చేసిన తరువాత గాంధీజీ డిశంబర్ 1900 లో భారతావని తిరుగు ప్రయాణం చేశారు. దారి మధ్యలో మారిషస్ (Mauritius) లో ఓడ ఆగితే ఆ రాత్రి అచ్చట గవర్నర్ Sir Charles Bruce లో సమా వేశమయ్యారు గాంధీజీ. చివరకు బొంబాయి చేరిన తరువాత అచ్చటనుండి రైలులో కలకత్తా వెళ్లారు. కొద్ది రోజులలో కలకత్తాలో (డిశంబర్ 26–30) Dinshaw Wacha (వాచా) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 6 వ సమావేశం జరగబోతున్నది. ప్రయాణం చేస్తున్నప్పుడు అదే రైలులో ఫిరోజ్ షా మెహతా కూడా ఉన్నారు. ఆసమయంలో గాంధీజీ దక్షిణ ఆఫ్రికాలో జరిగిన విషయాలను, పరిస్థితులను ఆయనకు వివరించారు. ఆసమయంలో ఆయనతోపాటు శ్రీ వాచా, Sir Chimanlal Setalvad. కూడా ఉన్నారు. అప్పుడు ఫిరోజ్ షా మెహతా గాంధీజీతో "గాంధీ, నీకు మేము ఏమిచెయ్యలేము అని అనిపిస్తుంది. మాదేశంలోనే మాకు అధికారం లేనప్పుడు దక్షిణ ఆఫ్రికా వంటి చోట్ల మేము ఏమి చేయగలం" అని అన్నారు. ఆ మాటలు విన్న గాంధీజీ ఒక్క సారి ఉలిక్కిపడ్డారు. శ్రీ వాచా గాంధీజీ వైపు దయనీయంగా

చూశారు. గాంధీజీ కూడా హాజరు అయిన ఆ కాంగ్రెస్ సమావేశం చివరి రోజున Sir Pherozeshah Mehta అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇదే మొదటి సారి గాంధీజీకి కాంగ్రెస్ పార్టీతో మొదటి అనుభవం.

ఆ సమావేశంలో గాంధీజీ దక్షిణ ఆఫ్రికాలో భారతీయుల తరుపున ఒక తీర్మానం పెట్టినప్పుడు దానికి కాంగ్రెస్ సభ్యులనుంచి అత్యధిక మద్దతు లభించింది. ఆ సమావేశంలో గాంధీజీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ను కలిసి ఆయనకుకూడా దక్షిణ ఆఫ్రికాలో భారతీయులు పడుతున్న కష్ట నష్టా లను వివరించారు.

మూడు రోజులు జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులలో, స్వచ్ఛంద సేవకులలో అస్పృశ్యత అధికంగానే ఉందని గాంధీజీ గమనించారు. ఉదాహరణకు తమిళ, తెలుగు వారి వంట శాల ఇతర కులాల వంట శాలలకు దూరంగా ఉంది. వీరు భోజనాలు చేస్తున్నపుడు ఇతరులు చూడ టం ఇష్టం ఉండదు. అ వంట శాల పొగతో నిండిపోయింది. ఆ వంటశాలలోనే ఒక ప్రక్కన భోజనాలు జరిగాయి. వీరు వర్ణధర్మం నిఖచ్చిగా పాటించటం జరిగింది. భారతావనిలో ఉన్న ఇటువంటి అస్పృ శ్యత ఉండటం చూసి గాంధీజీ ఆశ్చర్యపోయారు. ఇటువంటి చోట్ల అంటువ్యాదులు అకస్మాత్తుగా వ్యాపించవచ్చు.

ఆ సమావేశంలో దక్షిణ ఆఫ్రికా భారతీయులకు మద్దతుగా గాంధీజీ సమర్పించిన తీర్మానాన్ని ఫిరోజ్ షా ప్రతిపాదిస్తే దానికి సభ్యులు సంపూర్ణ మద్దతు ఇవ్వటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అందించిన ఈ విజయం గాంధీజీకి ఎంతో ఆనందం కలిగింది.

కాంగ్రెస్ పార్టీ సమావేశం ముగిసిన తరువాత గాంధీజీ ఒక నెల పాటు కలకత్తాలోనే ఉన్నారు.

ఆ సమయంలో గోపాలకృష్ణ గోఖలే ఆయనను తను ఉన్న ఇండియన్ క్లబ్ హోటల్ గదిలో ఆయనను తనతోపాటు ఉండమని ఆహ్వానించారు. అప్పుడు గోఖలే “గాంధీ, ఈ దేశంలో ఉన్నప్పుడు నీవు ప్రజల తో మమేకమవ్వాలి. అలాగే కాంగ్రెస్ పార్టీకికూడా సేవ చేయమని నిన్ను కోరుచున్నాను” అని సూచించారు.

------------సశేషం------------

గోపాలకృష్ణ గోఖలేతో గాంధీజీ ఉన్న నెల రోజులలో సమయంలో ఏమి జరిగిందీ, కలకత్తాలో ఆయన ఎవరితో సమావేశం అయ్యారు, తదితర విషయాల గురించి వచ్చే సంచికలో తెలుసు కుందాము.

COMMENTS